క్లుప్తంగా

బాలల హక్కులను కాపాడుదాం



శాంతినగర్: బాలల హక్కులను కాపాడుదామని మున్సిపల్ చైర్మన్ కరుణ అన్నారు. శుక్రవారం పట్టణంలో బాలల హక్కుల పరిరక్షణపై ప్రభుత్వ పాత్ర అనే అంశంపై సమావేశం నిర్వహించారు. బాలలను పరిరక్షించుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. అదేవిధంగా ఎంవీ ఫౌండేషన్ సభ్యులు సాయికుమార్ మాట్లాడుతూ సర్పంచ్ పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయరాములు, ఎంఈఓ నరసింహులు, ఎంవీఎఫ్ సభ్యులు హనిమిరెడ్డి, రాజోళి మండల వైస్ ఎంపీపీ రేణుక, నాగపుల్లయ్య, వడ్డేపల్లి, రాజోళి మండలాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సీఆర్‌పీఎఫ్, ఎస్‌ఎంసీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సెట్‌లో తెలుగు లెక్చరర్ ప్రతిభ



గద్వాల అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగంలో అతిథి అధ్యాపకుడిగా పని చేస్తున్న బ్రహ్మేశ్వర్ రెడ్డి సెట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారు. శుక్రవారం ప్రిన్సిపాల్ సంపత్ కుమార్, అధ్యాపక బృందం కళాశాలలో బ్రహ్మేశ్వర్ రెడ్డికి పూలమాల, శాలువాతో సన్మానించారు.

మద్యం తాగి వాహనాలు నడుపొద్దు



అయిజ: మద్యం తాగి వాహనాలు నడుపొద్దని ఎస్ఐ నరేష్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రధాన రోడ్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా విధించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని కోరారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత



కేటీదొడ్డి: మండలంలోని సుల్తాన్‌పురం శుక్రవారం గోకార్‌సాబ్ ఉర్సు సందర్భంగా ఎద్దుల గిరక పోటీలు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ రాజు హాజరై ప్రారంభించి మాట్లాడారు. పోటీలతో స్నేహపూరిత వాతావరణం ఏర్పడుతుందన్నారు. అనంతరం గెలుపొందిన వారికి మొదటి బహుమతి మల్లేష్‌కు 5 తులాల వెండి, రెండో బహుమతి దేవప్ప రెంతు తులాల వెండి, మూడో బహుమతి ఎర్రన్న ఒక తులం వెండి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్, హనుమంతు, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి



ఎర్రవల్లిచౌరస్తా: ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని శుక్రవారం తహసీల్దార్‌కు వర్కింగ్ జర్నలిస్టులు వినతి పత్రం అందించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుబ్రమణ్యం, డిప్యూటీ తహసీల్దార్ నందినిలకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు శ్రీనివాస్‌రెడ్డి, అజ్జు, జహీర్, శ్రీనివాస్, శేఖర్, రామన్‌గౌడ్, భాస్కర్, రాజ్‌కుమార్, రాజు, సుధాకర్, తదితరులు ఉన్నారు.

తిరుమలకు పాదయాత్ర

శాంతినగర్: తిరుమల శ్రీవారి దర్శనానికి పాదయాత్రగా 1008 మంది భక్తులు వెళ్తున్నట్లు శ్రీవారి సేవకులు, జిల్లా పాదయాత్ర నాయకులు గాయత్రి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం రాత్రి పాదయాత్రగా బయలుదేరారు. పాదయాత్రలో తెలంగాణ, ఒరిస్సా, ఆంధ్ర, తమిళనాడు, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల భక్తులు పాల్గొంటారని ఆయన వివరించారు.

భిక్షాటన చేసి వీఓఏల నిరసన



గట్టులో భిక్షాటన చేస్తున్న వీఓఏలు



కేటీదొడ్డిలో ..



ధరూరులో భిక్షాటన చేస్తున్న వీఓఏలు

మల్దకల్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వీఓఏలు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో వీఓఏలు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వీఓఏల సంఘం మండల నాయకులు బాషా, చంద్రాములు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోవిందు, హనుమంతు, కృష్ణ, వెంకట్రాములు, అపర్ణ, నవీన, ఏస్తేర్, తిరుమలేష్, జనార్దన్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

కేటీదొడ్డి: మండల కేంద్రంలోని వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని వీఓఏ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని 12 రోజు నిరవధిక సమ్మెలో భాగంగా వీఓఏలు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు తిమ్మప్ప, కిరణ్, శ్రీనివాసులు, తిరుమల్, పావని, తదితరులు పాల్గొన్నారు.

గట్టు: మండల కేంద్రంలోని మండల సమాఖ్య ఎదుట వివిధ గ్రామాలకు చెందిన వీఓఏలు శుక్రవారం సమ్మె కొనసాగించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో వీఓఏలు భిక్షాటన చేశారు.

ధరూరు: మండలంలో వీఓఏలు చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా దుకాణ సముదాయాల వద్ద భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భీమేష్, శ్రీనివాసులు, తిమ్మప్ప, రాధ, భాగ్యలక్ష్మి, అంజి, విజయలక్ష్మి, హైమావతి, నారాయణ, సరస్వతి, రూతమ్మ, నాగరాజు, శివన్న, ఆంజనేయులు, సత్యన్న, వెంకట నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శేషదాసుల రథోత్సవం



రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

మల్దకల్: మండల కేంద్రంలోని స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శేషదాసుల 138వ ఆరాధనోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. శుక్రవారం దాసుల వారి ఉత్సవమూర్తులను రథంపై ఊరేగించారు. అంతకు ముందు అభిషేకాలు, హోమాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేదపండితులు భక్తులకు ప్రవచనాలను వినిపించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు నియోజకవర్గంలోని వివిధ మండలాలు గ్రామాలకు చెందిన బ్రాహ్మణులు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కర్ణాటకకు చెందిన మహిళ భజన మండలి సభ్యులు భక్తిగీతాలను ఆలపించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, శేషదాసుల వారి వంశస్థులు ధీరేంద్రదాసు, రాఘవేంద్రదాసు, విష్ణుదాసు, శశాంకదాసు, శేషగిరిరావులతో పాటు అరవిందరావు, చంద్రశేఖర్‌రావు, నాగరాజుశర్మ, ముకుందరావు, బాబురావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ విడుదల



గద్వాల అర్బన్: జిల్లా కేంద్రంలోని గంజిపేటలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించే మేడే దినోత్సవానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆ సంఘం రాష్ట్ర నాయకుడు గంజిపేట రాజు శుక్రవారం విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు గణేష్, కుర్మన్న, మన్యం, సజీవులు, ఆంజనేయులు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

సైబర్‌నేరాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మల్దకల్: రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శేఖర్ కోరారు. శుక్రవారం మండంలోని పెద్దపల్లెలో కళాజాతా బృందంతో గ్రామస్తులకు సైబర్‌నేరాలు, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మహిళలపై వేధింపులు, గంజాయి, గుట్కాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ శేఖర్ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, అపరిచిత వ్యక్తుల ద్వారా ఫోన్‌కాల్ వచ్చిన క్రమంలో బ్యాంకు ఖాతా, ఎంటీఎం, ఓటీపీ వంటి వివరాలను తెలుపొద్దన్నారు. అంతకు ముందు సద్దలోనిపల్లె స్టేజీ సమీపంలో డ్రంక్‌అండ్‌డ్రైవ్ నిర్వహించారు. అమరవాయి, బూడిదపాడు, పెద్దపల్లి గ్రామాల సమీపంలో రోడ్డుపై ఏర్పడిన గుంతలకు మట్టిన తరలించి, చదును చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్ద కిష్టన్న, కళాజాతా బృందం సభ్యుడు రాధమ్మ, కృష్ణ, రామయ్య, రాంరెడ్డి, శేషన్న తదితరులు పాల్గొన్నారు.

పోతురాజు సోమనాద్రికి ఘన సన్మానం



ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని కొండేరు గ్రామానికి చెందిన పోతురాజు శంకమ్మ సేవాదళం వ్యవస్థాపకుడు పోతురాజు సోమనాద్రిని శుక్రవారం నాయకులు ఘనంగా సన్మానించారు. ఉద్యోగ రీత్యా లండన్‌లో ఉంటూ కూడా తన తల్లి జ్ఞాపకార్థంగా ఓ సేవా ట్రస్టును ఏర్పాటు చేసి మండలంలోని ఎన్నో నిరుపేద కుటుంబాలకు తనవంతు సహాయ సహకారాలను అందిస్తున్నాడు. గ్రామానికి వచ్చిన సోమనాద్రిని ఎర్రవల్లి సర్పంచ్ జోగుల రవి సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు కృష్ణ, తదితరులు ఉన్నారు.

బీఎస్పీ బలోపేతానికి కృషి



మాట్లాడుతున్న మధుసూదన్ గౌడ్

అయిజ: బీఎస్పీ బలోపేతానికి కృషి చేస్తానని అలంపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మధుసూదన్ గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు నిరంకుశ దోరణిలో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో గద్వాల జిల్లా అధ్యక్షుడు రాజు, మండల ఇన్‌చార్జ్ ప్రేమ్‌కుమార్, మండల కన్వీనర్ హనుమన్న, ఉపాధ్యక్షుడు ఈరన్న, పట్టణ కార్యదర్శి రవి, స్వామిదాస్, పాల్గొన్నారు.

మశమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



కేటీదొడ్డి: మండల కేంద్రంలోని మశమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేసి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్మాత్మిత వాతావరణం సంతరించుకుంది. కార్యక్రమంలో గ్రామస్తులు ఉరుకుందు, హనుమంతు, గోవిందు, కొండన్న, యుగందర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా కంటి వెలుగు



పల్లెపాడులో కంటి పరీక్ష నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



గట్టులోని ఆరగిద్దలో..

మానవపాడు: మండలంలోని పల్లెపాడులో శుక్రవారం రెండో రోజు కంటివెలుగు శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ యాకుబ్‌బాషా తెలిపారు. మొత్తం 141 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 38 మందికి కంటి అద్దాలు పంపిణీ, 18 మందికి కంటి అద్దాల కోసం రిఫర్ చేశారు. కార్యక్రమంలో చంద్రన్న, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గట్టు: మండలంలోని ఆరగిద్ద, ఇందువాసి, యల్లందొడ్డి గ్రామాల్లో కంటి పరీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మూడు గ్రామాల్లో 429 మందికి కంటి పరీక్షలను నిర్వహించగా, 19 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. 33 మందికి అద్దాల కోసం ప్రతిపాదనలు పంపించినట్లు వైద్యులు తెలిపారు. వైద్యాధికారులు తిమ్మప్ప, నర్సింహులు, సౌజన్య, సూపర్‌వైజర్లు స్వర్ణలత, బాలమ్మ, ఏఎన్‌ఎంలు ఈశ్వరమ్మ, రేష్మ, నర్మద, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల



గద్వాల అర్బన్: ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మేడేకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రంగన్న, కాశీం, వెంకటేష్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

ట్రస్టు నూతన కమిటీ ఎన్నిక



సమావేశమైన సమ సమాజ సేవా ట్రస్టు సభ్యులు

అలంపూర్: సమ సమాజ సేవా ట్రస్టు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ట్రస్టు చైర్మన్ అబ్దుల్ హక్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ ఫంక్షన్ హాల్‌లో సమ సమాజ సేవా ట్రస్టు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రస్టు చైర్మన్‌గా అబ్దుల్ హక్, కార్యదర్శిగా నాగరాజు, కోశాధికారిగా ఏమేలమ్మ, డైరెక్టర్లుగా వెంకట్రామయ్య శెట్టి, నందు, రమేష్, మద్దిలేటి, జాన్సన్, నాగరాజు, ఆశన్న, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పాఠశాలలకు డిజిటల్ బోర్డులు

ఉండవెల్లి: మండలంలోని మండల కేంద్రం, తక్కశిల, బొంకూరు గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు డిజిటల్ బోర్డులు పంపిణీ చేశారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఒక్కో పాఠశాలకు మూడు బోర్డులు మొత్తం 9 బోర్డులు అందజేసినట్లు ఎంఈఓ శివ ప్రసాద్ తెలిపారు.

ఇరువర్గాలపై కేసు నమోదు

గద్వాల క్రైం: వ్యవసాయ పొలం వివాదంపై కేసు నమోదైన సంఘటన గద్వాల రూరల్ పోలీసు స్టేషన్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ ఆనంద్, బాధితులు తెలిపిన వివరాల మేరకు జమ్మిచేడ్ చెందిన 4వ వార్డు కౌన్సిలర్ కావలి నర్సింహులు, గంగాధర్‌గౌడ్‌ల మధ్య కొన్ని రోజులుగా వ్యవసాయ పొలం విషయంలో తగాదాలు ఉన్నాయి. శుక్రవారం గంగాధర్‌గౌడ్ వ్యవసాయ పొలంలో పనులు చేయిస్తుండగా కావలి నర్సింహులు పనులు నిలిపి వేయాలని సూచించాడు. ఇద్దరి మధ్య మాటమాట పెరిగింది. దీంతో గంగాధర్‌గౌడ్, అతని కుమారులు, అనుచరులు కలిసి కౌన్సిలర్ నర్సింహులుపై దాడి చేశారు. విషయం తెలుసుకున్న బాధిత కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం నర్సింహులును గద్వాల జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఇరువర్గలకు చెందిన బాధితులు ఫిర్యాదు చేశారురు. ఈ మేరకు ఇరువర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అన్నివర్గాలకు అండగా ప్రభుత్వం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

అలంపూర్: అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. శుక్రవారం అలంపూర్ చౌరస్తాలోని క్యాంపు కార్యాలయంలో జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి ద్వార చిన్న తరహా వ్యాపారుల(పీఈటీటీవై) పథకం కింద ఒక్కొక్కరికి రూ. 50 వేలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. మొత్తం 39 మందికి రూ. 19.50 లక్షల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.50లక్షల చెక్కును బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ రూరల్: అభాగ్యులకు అండగా సీఎం సహాయనిధి ఉందని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. మండల పరిధిలోని లింగన్‌వాయి గ్రామానికి చెందిన సర్పంచ్ మనోజ్‌కుమార్ రెడ్డి అనారోగ్యంతో చికిత్సపొందుతూ మృతి చెందాడు. బాధిత కుటుంబసభ్యులు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కును ఎమ్మెల్యే మనోజ్‌కుమార్ భార్య సుభద్రమ్మకు అందజేశారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని వల్లూరు గ్రామానికి చెందిన యోగానంద్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ. 2.40 లక్షల చెక్కును శుక్రవారం బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే అబ్రహం అందజేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గిడ్డారెడ్డి, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

కార్యదర్శుల నిరవధిక సమ్మె



అయిజలో నిరవధిక సమ్మెలో పాల్గొన్న జేపీఎస్, ఓపీఎస్‌లు

కేటీదొడ్డి: సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నేరవేర్చాలంటూ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె నిర్వహించారు. శుక్రవారం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని కోరారు.

అయిజ: మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం సమ్మె నిర్వహించారు. జేపీఎస్, ఓపీఎస్‌లను మూడు సంవత్సరాల ప్రవేశం పీరియడ్ తర్వాత రెగ్యులర్ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని కార్యదర్శులు పేర్కొన్నారు. ఒక సంవత్సరం పీరియడ్ సమయం పెంచినా ఇప్పటివరకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ నెరవేర్చడం లేదన్నారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

ధరూరు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరసన సమ్మె చేపట్టారు. శుక్రవారం ఆ సంఘం మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ నాలుగేళ్ల కిందట ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్ రెడ్డి, వసంత్, రమ్య తదితరులు పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ధర్నా నిర్వహించారు. శుక్రవారం ప్రొబేషన్ గడువు పూర్తయిన ప్రభుత్వం రెగ్యులర్ చేయడం లేదని పంచాయతీ కార్యదర్శులు ఆరోపించారు. కార్యక్రమంలో కార్యదర్శులు రవి గౌడ్, మహేష్ నాయుడు, ధనుంజయ్ రెడ్డి, జ్యోతి, రాధిక, దేవి దేవిక, బాలకృష్ణ, నాగరాజు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవల్లిచౌరస్తా: గ్రామ పంచాయతీలలో విధుల నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని అలంపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జోగుల రవి అన్నారు. శుక్రవారం ఇటిక్యాల మండలంలోని ఎర్రవల్లి చౌరస్తాలో రెండు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్న కార్యదర్శులకు రూ.10వేల ఆర్థికసాయం అందించి ఆయన మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నివరధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు.

చిన్నారుల విద్యకు ప్రాధాన్యం

గట్టు: చిన్నారుల విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని సర్పంచ్ ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని 1, 2 ,3, 4, 5 అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ బాల్యారంభ దశ విద్య (ఈసీసీఈ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ స్కూల్‌ను పూర్తి చేసుకున్న చిన్నారులకు ఆమె సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లలకు అందించే ప్రేరణ, అనుభవాలు వారి భవిష్యత్‌కు సంపూర్ణ అభివృద్ధికి, వికాసానికి పునాది వేస్తాయన్నారు. అంగన్‌వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలకు మంచి అలవాట్లు, సంభాషణ, కథలు, పాటలు అంకెల పరిచయం, అక్షర పరిచయం వంటి కార్యక్రమాలను తల్లిదండ్రుల సమక్షంలో అంగన్‌వాడీ టీచర్లు చేసి చూపించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు వెంకట్రావమ్మ, ఉమామహేశ్వరి, సుజాతమ్మ, రాజేశ్వరి, సరస్వతి, పిల్లల తల్లిదండ్రులు, ఏఎల్‌ఎంఎస్‌సీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు తగవు



మాట్లాడుతున్న ఎంపీపీ రజిత, జెడ్పీటీసీ రాజు

శాంతినగర్: ఎమ్మెల్యే అబ్రహంపై వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ గౌడ్ అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. శుక్రవారం వడ్డేపల్లి పుర పరిధిలోని పట్టణంలో ఎంపీపీ రజిత, జెడ్పీటీసీ కాశపోగు రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్‌లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రజిత మాట్లాడుతూ ఎమ్మెల్యేపై వైస్ ఎంపీపీ చేసిన ఆరోపణలు నిరూపించాలని లేనిపక్షంలో పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జెడ్పీటీసీ కాశపోగు రాజు మాట్లాడుతూ దందాలు ఎవరు చేస్తున్నారో వడ్డేపల్లి మండల ప్రజలందరికి తెలుసన్నారు. జూలెకల్ సర్వేనంబర్ 250 ఎండోమెంట్ ల్యాండ్‌ను తమ పేరట చేయించుకుని గద్వాల వారికి అమ్మి సొమ్ముచేసుకోలేదా అని ప్రశ్నించాడు. సమావేశంలో ఎంపీటీసీ లత, సర్పంచ్‌లు ఆంజనేయులు, తిమ్మప్ప, మార్కెట్ యార్డు డైరెక్టర్ మహేష్, వెంకటేశ్వర్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోండి

మానవపాడు: అంగన్‌వాడీ సెంటర్లలో ప్రభుత్వం అందించే సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఐసీడీఎస్, సీడీపీఓ సుజాత సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో వడ్డెపల్లి, రాజోలి, ఇటిక్యాల, అలంపూర్ మండలాల అంగన్‌వాడీ టీచర్లకు సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు, పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నిర్వహించే ఆట, పాటల విద్య ద్వారా పిల్లల్లో నైపుణ్య, ఎదుగుల ఉంటుందన్నారు. కార్యక్రమంలో వడ్డెపల్లి సూపర్‌వైజర్ అరుణమ్మ, రాజోలి సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కన్యకాపరమేశ్వరి ఆలయ స్వర్ణోత్సవం

గద్వాల అర్బన్: జిల్లా కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయ స్వర్ణోత్సవ వేడుకలను వైభవంగా ప్రారంభమైయ్యాయి. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అమ్మవారి ఉత్సవమూర్తులను భక్తి శ్రద్ధలతో పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగించారు. అనంతరం ఆలయానికి చేరుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుణ్యహావచనం, ధ్వజారోహణం, నవగ్రహపూజ, గణపతి హోమం సంప్రదాయబద్ధంగా చేపట్టారు. జిల్లా కేంద్రంలోని ఆర్య వైశ్య సంఘం నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. బిలకంటి రాము, కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, నాయకులు సురేష్, మధుమతి, రవళి, వెంకటరమణ, శ్రీకాంత్, వీరుబాబు, నరహరి, హనుమంతయ్య ఉన్నారు.